# ‘ప్రతాపరుద్ర యశోభూషణం’ రచయిత ఎవరు?

**గ్రూప్స్ జనరల్ స్టడీస్ తెలంగాణ చరిత్ర ప్రత్యేకం**

## మాదిరి ప్రశ్నలు

1. రాజుకు అత్యవసర పరిస్థితుల్లో రక్షణ అవసరాల కోసం ‘నాయంకర సైన్యం’ అనే వ్యవస్థను రూపొందించిన రాజ్యం ఏది?
   1) విజయనగర రాజులు
   2) చాళుక్యులు
   3) శాతవాహనులు 4) కాకతీయులు
2. సంస్కృతంలో ‘సంగీత చింతామణి’ గ్రంథాన్ని రాసిన రెడ్డిరాజు ఎవరు?
   1) పెదకోమటి వేమారెడ్డి
   2) రాచవేమారెడ్డి
   3) కాటయ వేమారెడ్డి 4) కుమారగిరి రెడ్డి
3. రేచర్ల వెలమలు ఎక్కువగా ఆదరించిన మతం ఏది?
   1) శైవం 2) వైష్ణవం
   3) బౌద్ధం 4) క్రైస్తవం
4. రెడ్డిరాజుల ప్రధాన మతం ఏది?
   1) శైవం 2) వైష్ణవం
   3) బౌద్ధం 4) జైనం
5. పల్నాడు, వినుకొండ సీమల్లో ‘రంభయైన ఏకులు వడుకున్’ అని వర్ణించిన కవి?
   1) పోతనామాత్యుడు
   2) పాల్కురికి సోమనాథుడు
   3) శ్రీనాథమహాకవి 4) డిండిమభట్టు
6. దేశీయ–విదేశీ వర్తకుల సంరక్షణార్థం క్రీ.శ 1358లో మోటుపల్లి రేవు అభయ శాసనాన్ని సంస్కరించిన రెడ్డి రాజెవరు?
   1) కుమారగిరి రెడ్డి 2) అనపోతారెడ్డి
   3) పెదకోమటి వేమారెడ్డి
   4) కాటయ వేమారెడ్డి
7. కాకతీయ తోరణాన్ని తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నంగా ఎంచుకున్నారు. ఓరుగల్లులోని స్వయంభూ దేవాలయానికి నాలుగు వైపులా రాతితో ఈ తోరణాలను ఏ కాకతీయ రాజు నిర్మించాడు?
   1) రెండో ప్రోలరాజు 2) ప్రతాపరుద్రుడు
   3) గణపతి దేవుడు 4) మహాదేవుడు
8. ‘ఆంధ్రదేశాధీశ్వరుడు’గా ఖ్యాతిగాంచిన కాకతీయ రాజు ఎవరు?
   1) ప్రతాపరుద్రుడు 2) రుద్రమదేవి
   3) ప్రోలరాజు 4) గణపతి దేవుడు
9. ‘రంగనాథ రామాయణం’ ఎవరు రచించారు?
   1) పోతన 2) శ్రీనాథుడు
   3) పండితారాధ్యుడు 4) గోన బుద్ధారెడ్డి
10. ‘అవక్రవిక్రమ యశస్య సంభావ్య బాహర్గలుడు’ అనే బిరుదు ఎవరికి ఉంది?
    1) ముసునూరి ప్రోలయనాయకుడు
    2) ముసునూరి కాపయనాయకుడు
    3) ముసునూరి పోచయనాయకుడు
    4) ముసునూరి దేవయనాయకుడు
11. ముసునూరి కాపయనాయకునికి ‘అరుమనగంటి పురవరాధీశ్వరుడు’ (ఆమనగల్లు) అనే బిరుదు ఉన్నట్లు ఏ శాసనంలో పేర్కొన్నారు?
    1) కలువచేరు శాసనం
    2) పిల్లలమర్రి శాసనం
    3) ఆర్యావట శాసనం
    4) గణపేశ్వర శాసనం
12. ముసునూరి కాపయనాయకుడు, రేచర్ల అనపోతా నాయకుడి మధ్య క్రీ.శ. 1367–68లో భీకర యుద్ధం ఎక్కడ జరిగింది?
    1) ఓరుగల్లు 2) భీమవరం
    3) నల్గొండ 4) పానగల్లు
13. రాచకొండ, దేవరకొండ రాజధానులుగా త్రిలింగ దేశాన్ని ఎవరు పాలించారు?
    1) కాకతీయులు
    2) రేచర్ల పద్మనాయకులు
    3) రెడ్డిరాజులు
    4) విజయనగర రాజులు
14. రేచర్ల వంశ మూలపురుషుడెవరు?
    1) రేచర్ల ప్రసాదిత్యుడు
    2) రేచర్లరుద్రుడు 3) బేతాళ రెడ్డి
    4) సర్వజ్ఞ సింగభూపాలుడు
15. రేచర్ల పద్మనాయకుల వంశచరిత్రను తెలిపే గ్రంథం పేరేమిటి?
    1) ప్రతాపరుద్ర చరిత్ర
    2) పండితారాధ్య చరిత్ర
    3) చమత్కార చంద్రిక
    4) వెలుగోటి వారి వంశావళి
16. ‘కాకతీయ రాజ్యస్థాపనాచార్య’ అనే బిరుదు ఉన్న రేచర్ల నాయకుడెవరు?
    1) రేచర్ల రుద్రుడు
    2) రేచర్ల ప్రసాదిత్యుడు
    3) బేతాళ రెడ్డి 4) సింగమనేడు
17. ‘సర్వజ్ఞ’ అనే బిరుదున్న రేచర్ల పద్మ నాయకుడెవరు?
    1) అనపోతానాయకుడు
    2) మాదానాయకుడు
    3) కుమారసింగభూపాలుడు
    4) దాచానాయకుడు
18. రెడ్డి–వెలమ రాజుల మధ్య అనుసంధానకర్తగా ఎవరు వ్యవహరించారు?
    1) పోతనామాత్యుడు 2) గౌరన
    3) కొరవి గోపరాజు 4) శ్రీనాథుడు
19. హన్మకొండలో పద్మాక్షి, సిద్ధేశ్వరాలయాలను నిర్మించిన కాకతీయ రాజెవరు?
    1) గణపతి దేవుడు 2) ప్రోలరాజు
    3) మహాదేవుడు 4) రుద్రమదేవి
20. తెలంగాణలో భారీ నీటి పారుదల సౌకర్యాల కల్పన చేపట్టిన తొలి రాజవంశం?
    1) కుతుబ్‌షాహీలు
    2) విజయనగర రాజులు
    3) కాకతీయులు 4) రేచర్ల పద్మనాయకులు
21. కిందివాటిలో భిన్నమైంది ఏది?
    1) క్షీరారామం 2) ద్రాక్షారామం
    3) కాళేశ్వరం 4) శ్రీశైలం
22. శత్రువుల రక్తాన్ని శరీరమంతా పూసుకునే పూజా విధానమైన ‘రణము కుడుపు’ అనే భైరవ తాంత్రిక పద్ధతిని ఏ రాజవంశం ఆచరించింది?
    1) రేచర్ల పద్మనాయకులు
    2) రెడ్డిరాజులు 3) కాకతీయులు
    4) విజయనగర రాజులు
23. ‘గజ సాహిణీ’ అనే బిరుదు ఎవరిది?
    1) విద్యానాథుడు 2) రుద్రమదేవి
    3) జాయపసేనాని 4) గణపతి దేవుడు
24. ‘ప్రతాపరుద్ర యశోభూషణం’ రచయిత ఎవరు?
    1) శ్రీనాథుడు 2) విద్యానాథుడు
    3) పోతన 4) అచితేంద్రుడు
25. ‘చమత్కార చంద్రిక’ రచయిత ఎవరు?
    1) బొమ్మకంటి అప్పయామాత్యుడు
    2) శ్రీనాథుడు 3) పోతన
    4) విశ్వేశ్వరుడు
26. పురిటిసుంకం, పొయ్యిలపై పన్ను విధించిన రెడ్డి రాజెవరు?
    1) పెదకోమటి వేమారెడ్డి
    2) సింగభూపాలుడు
    3) రాచవేమారెడ్డి 4) కుమారగిరిరెడ్డి
27. ‘కైఫీయతులు’ అంటే ఏమిటి?
    1) స్థానిక చరిత్రలు
    2) రాజవంశ చరిత్రలు
    3) పొగడ్తలు 4) నాణేలు
28. కాళిదాసు రాసిన అభిజ్ఞాన శాకుంతలం, విక్రమోర్వశీయం, మాళవికాగ్నిమిత్రం నాటకాలపై ‘కుమారగిరి రాజీయం’ పేరుతో సంస్కృతంలో వ్యాఖ్యానం రాసిన రెడ్డిరాజు ఎవరు?
    1) పెదకోమటి వేమారెడ్డి
    2) కుమారగిరి రెడ్డి
    3) రాచవేమారెడ్డి
    4) కాటయవేమారెడ్డి
29. శ్రీశైలంలో ‘వీర శిరోమండపం’ నిర్మించిన రెడ్డిరాజెవరు?
    1) రాచవేమారెడ్డి 2) కుమారగిరి రెడ్డి
    3) అనవేమారెడ్డి
    4) పెదకోమటి వేమారెడ్డి
30. అహోబిలం, శ్రీశైలం పాతాళ గంగకు సోపానాలు (మెట్లు) నిర్మించిన రెడ్డి రాజు?
    1) అనపోతారెడ్డి
    2) పెదకోమటి వేమారెడ్డి
    3) ప్రోలయవేమారెడ్డి
    4) రాచవేమారెడ్డి
31. ‘కర్పూర వసంతరాయుడు’ అనే బిరుదు ఉన్న రెడ్డిరాజు ఎవరు?
    1) అనవేమారెడ్డి
    2) కొమరగిరి (కుమారగిరి) రెడ్డి
    3) ప్రోలయవేమారెడ్డి
    4) పెదకోమటి వేమారెడ్డి
32. సంస్కృతంలో ‘సాహిత్య చింతామణి’, ‘సంగీత చింతామణి’ రాసిన రెడ్డిరాజు?
    1) పెదకోమటి వేమారెడ్డి
    2) రాచవేమారెడ్డి
    3) ప్రోలయ వేమారెడ్డి
    4) కాటయ వేమారెడ్డి
33. రెడ్డి రాజుల కాలంలో విదేశాలతో నౌకా వ్యాపారాన్ని నిర్వహించినవారు?
    1) వామన భట్టభాణుడు
    2) వెన్నెలకంటి సూరన
    3) అవచి తిప్పయశెట్టి 4) శ్రీనాథుడు
34. రెడ్డిరాజుల కులదేవత పేరేమిటి?
    1) విద్యాదేవి 2) మూల గూరమ్మ
    3) కాకతి 4) దుర్గాదేవి
35. శ్రీనాథ మహాకవి ఏ రెడ్డిరాజు ఆస్థానంలో ‘విద్యాధికారిగా’ పనిచేశాడు?
    1) ప్రోలయవేమారెడ్డి
    2) పెదకోమటి వేమారెడ్డి
    3) రాచవేమారెడ్డి 4) కాటయ వేమారెడ్డి
36. ‘లకుమాదేవి’ అనే నాట్యగత్తె ఏ రెడ్డిరాజు కొలువులో ఉండేది?
    1) పెదకోమటి వేమారెడ్డి
    2) కుమారగిరి రెడ్డి
    3) కాటయ వేమారెడ్డి
    4) రాచ వేమారెడ్డి
37. ‘వేమభూపాల చరితం’ అనే చారిత్రక గ్రంథ రచయిత ఎవరు?
    1) వామన భట్టభాణుడు
    2) శ్రీనాథుడు
    3) పోతన 4) గౌరన
38. ‘సింహాసన ద్వాత్రింశిక’ రచయిత ఎవరు?
    1) అనంతామాత్యుడు 2) మల్లన
    3) కొరవి గోపరాజు 4) కొమ్మన
39. ‘భోగినీ దండకం’, ‘వీరభద్ర విజయం’ గ్రంథాల రచయిత ఎవరు?
    1) పోతనామాత్యుడు 2) శ్రీనాథుడు
    3) విశ్వేశ్వర కవి 4) ఎర్రాప్రెగడ
40. రెడ్డిరాజుల కాలంలో ‘భూమిని’ దేనితో కొలిచేవారు?
    1) దారం 2) కేసరపాటి గడ
    3) ఇనుప గొలుసు 4) కాళ్ల అడుగులు
41. తెలంగాణలో అనపోత సముద్రం, రాయ సముద్రం, నాగ సముద్రం అనే చెరువులను ఎవరికాలంలో తవ్వించారు?
    1) రేచర్ల పద్మనాయుకులు
    2) కాకతీయులు 3) రెడ్డి రాజులు
    4) విజయనగర రాజులు
42. నీటి పారుదల సౌకర్యార్థం ‘సంతాన సాగరం’ అనే పెద్ద తటాకం, జగనొబ్బగండ కాల్వలను ఎవరు నిర్మించారు?
    1) కాకతీయులు
    2) విజయనగర రాజులు
    3) కుతుబ్‌షాహీలు 4) రెడ్డిరాజులు
43. ‘సర్వమాన్యములు’ అంటే ఏమిటి?
    1) రాచభూములు
    2) పన్నులు లేని భూములు
    3) దేవాలయ భూములు
    4) సామంతుల భూములు
44. ‘మాచల్దేవి’ ఏ తెలుగు సాహిత్య గ్రంథంలోని పాత్ర?
    1) భాగవతం 2) క్రీడాభిరామం
    3) రంగనాథ రామాయణం
    4) హరివంశం
45. ‘జైమినీ భారతం’ గ్రంథకర్త ఎవరు?
    1) తిక్కన 2) ఎర్రాప్రెగడ
    3) శ్రీనాథుడు
    4) పిల్లలమర్రి పినవీరభద్రుడు
46. తెలంగాణలో ‘నవబ్రహ్మ ఆలయాలు’ ఎక్కడ ఉన్నాయి?
    1) పానగల్లు 2) వేములవాడ
    3) యాదగిరి గుట్ట 4) అలంపురం
47. పశ్చిమ చాళుక్యులు నిర్మించిన దేవాలయాలు తెలంగాణలో ఎక్కడ ఉన్నాయి?
    1) వేములవాడ 2) ఓరుగల్లు
    3) అలంపురం 4) పిల్లలమర్రి
48. కిందివాటిలో సరికాని జత ఏది?
    1) నన్నెచోడుడు–కుమార సంభవం
    2) సోమనాథుడు–పండితారాధ్య చరిత్ర
    3) వేములవాడ భీమకవి–బసవ పురాణం
    4) మల్లికార్జున పండితారాధ్యుడు–శివతత్త్వసారం
49. 1182లో జరిగిన పల్నాటి యుద్ధంలో నలగాముడికి సహాయంగా పల్నాడుకు సైన్యాన్ని పంపిన కాకతీయ చక్రవర్తి?
    1) రుద్రమదేవి 2) ప్రతాపరుద్రుడు
    3) రుద్రదేవుడు 4) గణపతిదేవుడు
50. ‘ఆంధ్ర సురత్రాణ’ అనేది ఎవరి సుప్రసిద్ధ బిరుదు?
    1) ప్రోలయనాయకుడు 2) అనవేమారెడ్డి
    3) కాపయనాయకుడు 4) గన్నయ
51. ఎర్రాప్రెగడ ఎవరి ఆస్థానంలో విద్యాధి కారి?
    1) అల్లాడరెడ్డి 2) అనవేమారెడ్డి
    3) ప్రోలయవేమారెడ్డి 4) అనవోతారెడ్డి
52. కాకతీయ రాజ్యంలో ముఖ్యమైన ఓడరేవు?
    1) నెల్లూరు 2) మచిలీపట్నం
    3) మోటుపల్లి 4) ధరణికోట
53. రుద్రమదేవి పాలనాకాలంలో ఆంధ్రదేశాన్ని సందర్శించిన విదేశీ యాత్రికుడు?
    1) డొమింగో పేస్ 2) నికోలోకోంటి
    3) మార్కోపోలో 4) జోర్డానస్
54. హన్మకొండలోని వేయిస్తంభాల గుడి ఎవరి పోషణలో నిర్మితమైంది?
    1) రుద్రదేవుడు 2) రుద్రమదేవి
    3) గణపతి దేవుడు 4) ప్రతాపరుద్రుడు
55. తొలితరం కాకతీయ పాలకులు పోషించిన మతం ఏది?
    1) జైనం 2) శైవం
    3) బౌద్ధం 4) వైష్ణవం
56. హన్మకొండ వేయి స్తంభాలగుడి, ఓరుగల్లు దుర్గం, ఏకశిలానగరాలకు పునాది వేసిన కాకతీయ రాజు ఎవరు?
    1) గణపతిదేవుడు 2) ప్రతాపరుద్రుడు
    3) రుద్రమదేవి 4) రుద్రదేవుడు
57. సేనాధిపతి రేచర్ల రుద్రుడు ప్రసిద్ధిగాంచిన ‘రామప్ప దేవాలయాన్ని’ ఏ కాకతీయ రాజు కాలంలో నిర్మించాడు?
    1) ప్రోలరాజు 2) గణపతిదేవుడు
    3) ప్రతాపరుద్రుడు 4) రుద్రదేవుడు
58. రాజధానిని హన్మకొండ నుంచి ఓరుగల్లుకు మార్చిన కాకతీయ రాజు ఎవరు?
    1) ప్రతాపరుద్రుడు 2) రుద్ర దేవుడు
    3) గణపతిదేవుడు 4) రుద్రమదేవి

## సమాధానాలు

1) 4; 2) 1; 3) 2; 4) 1; 5) 3;
6) 2; 7) 3; 8) 4; 9) 4; 10) 1;
11) 4; 12) 2; 13) 2; 14) 3; 15) 4;
16) 2; 17) 3; 18) 4; 19) 2; 20) 3;
21) 1; 22) 1; 23) 3; 24) 2; 25) 4;
26) 3; 27) 1; 28) 4; 29) 3; 30) 3;
31) 2; 32) 1; 33) 3; 34) 2; 35) 2;
36) 2; 37) 1; 38) 3; 39) 1; 40) 2;
41) 1; 42) 4; 43) 2; 44) 2; 45) 4;
46) 4; 47) 3; 48) 3; 49) 3; 50) 3;
51) 3; 52) 3; 53) 3; 54) 1; 55) 1;
56) 4; 57) 2; 58) 3.

